క్లుప్తంగా

భక్తిశ్రద్ధలతో నాగుల పంచమి



సాక్షి నెట్‌వర్క్ : జిల్లాలోని నర్సంపేట, దుగ్గొండి, నల్లబెల్లి, గీసుకొండ, నెక్కొండ, తదితర మండలాల్లో మహిళలు నాగుల పంచమిని శుక్రవారం భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. పాముల పుట్టల వద్ద పాలు పోశారు. ఉదయం నుంచి సాయంత్రం వరకు ఆలయాల్లో సందడి నెలకొంది.

వృథాగా పోతున్న సాగునీరు



దుగ్గొండి : మండలంలోని అడవిరంగాపురం లోని ఊర చెరువు తూముకు ఉన్న షట్టర్ రేకు ఊడిపోవడంతో సాగునీరు వృథాగా పోతోంది. ఇటీవల కురిసిన వర్షాలకు చెరువులోకి భారీగా నీరు చేరిన విషయం తెలిసిందే. తూము షట్టర్ రేకు ఊడిపోవడంతో నీరంతా పంట పొలాల్లోకి వృథాగా పోతోందని రైతులు ఆందోళన చెందుతున్నారు. అధికారులు స్పందించి తూము షట్టర్‌కు మరమ్మతు చేయించి నీటి వృథాను అరికట్టాలని ఆయకట్టు రైతులు కోరుతున్నారు.

బీజేపీ అనుబంధ కమిటీల అధ్యక్షుల నియామకం

గీసుకొండ : బీజేపీ అనుబంధ సంఘాల జిల్లా కమిటీల అధ్యక్షులను పార్టీ జిల్లా అధ్యక్షులు గంట రవికుమార్ శుక్రవారం నియమించారు. ఈ మేరకు ఆయన నియామక ఉత్తర్వులను జారీ చేశారు. ఎస్సీ మోర్చా జిల్లా అధ్యక్షుడిగా పాలెపాక మార్టిన్ లూథర్, మైనారిటీ మోర్చా అధ్యక్షుడిగా సర్దార్ గోవిందొసింగ్, మహిళా మోర్చా అధ్యక్షురాలిగా కాసు శిల్ప, కిసాన్ మోర్చా అధ్యక్షుడిగా బైరి నాగరాజు, ఎస్టీ మోర్చా అధ్యక్షుడిగా బానోతు వీరన్న నియమితులైనట్లు ప్రకటనలో పేర్కొన్నారు.

న్యాయవాదుల నిరసన



నర్సంపేట రూరల్ : జనగామలో న్యాయవాద దంపతులపై పోలీసులు దాడి చేయడాన్ని ఖండిస్తూ స్థానిక కోర్టులో న్యాయవాదులు శుక్రవారం నిరసన తెలిపారు. ఈ సందర్భంగా సీనియర్ న్యాయవాది అంబటి శ్రీనివాస్ మాట్లాడారు. స్టేట్ ఫెడరేషన్ ఆఫ్ బార్ అసోసియేషన్ పిలుపు మేరకు రెండు రోజుల బంద్‌లో భాగంగా కోర్టు విధులు బహిష్కరించినట్లు తెలిపారు. కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షుడు పుట్టపాక రవి, సీనియర్ న్యాయవాదులు పింగిళి మాధవరావు, తండ సారంగపాణి, తొగరు నర్సింహారెడ్డి, లక్ష్మీనారాయణ, మోటూరి రవి, అంబటి రాజ్‌కుమార్, కొంగరి రాజు, కంసాని అశోక్, బొడ్డుపెల్లి అజయ్, పానుగోటి అజయ్, పండుగ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

ఉత్తమ బ్యాంక్ మిత్రగా రౌతు సౌందర్య



దుగ్గొండి : మండలంలోని మందపల్లికి చెందిన రౌతు సౌందర్య ఉత్తమ బ్యాంక్ మిత్రగా ఎంపికయ్యారు. ఈ మేరకు ఆమె ఏపీజీవీ బ్యాంకు రీజినల్ మేనేజర్ (ఆర్‌ఎం) నాగచైతన్య చేతుల మీదుగా శుక్రవారం అవార్డు అందుకున్నారు. ఖాతాదారులకు అందుబాటులో ఉండటం, డిపాజిట్లు సేకరించడం, ఇన్సూరెన్స్ చేయించడంతో ఆమెను అవార్డు వరించింది. సౌందర్యను బ్యాంక్ మేనేజర్ కిషోర్‌బాబు, ఐరిక్స్ జిల్లా అధికారి శోభన్‌బాబు, డివిజన్ అధికారి కొత్ర నర్సింహ అభినందించారు.

రోడ్డు ప్రమాదంలో ఇద్దరికి గాయాలు

చెన్నారావుపేట : మండలంలోని ముగ్దుంపురం శివారులోని బ్రిడ్జి వద్ద శుక్రవారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో ఇద్దరికి గాయాలయ్యాయి. వివరాలిలా.. మండలంలోని పాత ముగ్దుంపురం గ్రామానికి చెందిన బైక్ మెకానిక్ సుతారి రాజశేఖర్ చారి నడుపుతున్న ద్విచక్ర వాహనం, నర్సంపేటకు వెళ్తున్న జోజిపేట నారాయణ తండాకు చెందిన బాదావత్ రమేష్ వాహనం ఎదురెదురుగా వచ్చి ఒకదానిని మరొకటి ఢీకొన్నాయి. ఇద్దరినీ స్థానికులు చికిత్స కోసం ఆస్పత్రికి తరలించారు.

ప్రమాదపుటంచున ప్రయాణం

- రోడ్డు పక్కనే బావులతో వాహనదారులకు పొంచి ఉన్న ముప్పు
- రక్షణ గోడల ఏర్పాటులో అధికారుల నిర్లక్ష్యం



సంగెం-గవిచర్ల మధ్య రోడ్డు పక్కన ప్రమాదకరంగా ఉన్న బావి

సంగెం : మండలంలోని పలు రోడ్ల మీద ప్రమాదపుటంచున ప్రయాణం తప్పడం లేదు. ఆర్ అండ్ బీ, పంచాయతీ రాజ్, గ్రామాల్లోని అంతర్గత రోడ్ల వెంట ఉన్న వ్యవసాయ బావులతో వాహనదారులకు ప్రమాదం పొంచి ఉంది. ఈ క్రమంలో రక్షణ గోడలు ఏర్పాటు చేయడంలో సంబంధిత శాఖల అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు. వరంగల్-మహబుబాబాద్ ప్రధాన రహదారి వెంట 30 ఫీట్ల దూరంలో ఉన్న వ్యవసాయ బావిలో గతంలో జీపు పడిన ఘటనలో డ్రైవర్ మృత్యువాత పడగా పలువురు తీవ్ర గాయాల పాలయ్యారు. గత మే 3వ తేదీన ఆశాలపల్లి క్రాస్ రోడ్డు పక్కనున్న బావిలో పర్వతగిరి మండలం కొంకపాకకు చెందిన బొంత దేవేందర్ బైక్‌తో సహా పడి మృతి చెందిన విషయం తెలిసిందే. ఎల్గూర్‌స్టేషన్-చంద్రుగొండ రోడ్డులో పక్కనే ఉన్న బావిలో ఓ ద్విచక్ర వాహనదారుడు పడి గాయాల పాలై ప్రాణాలతో బయటపడ్డాడు. అలాగే జాటోత్‌తండా రోడ్డు పక్కన వరి కోత యంత్రం పడిపోగా డ్రైవర్ గాయాలపాలయ్యాడు. ఇలాంటి ఘటనలు చోటు చేసుకున్నా అధికారులు ప్రజాప్రతినిధులు పట్టించుకోని దుస్థితి నెలకొంది. మండలంలోని కాట్రపల్లి-వెంకటాపూర్, కాట్రపల్లి-కాపుల కనిపర్తి, ఎల్గూర్‌స్టేషన్-తూర్పుతండా, వంజరపల్లి-పల్లారుగూడ-మొండ్రాయి, తిమ్మాపూర్-నర్సానగర్, సంగెం-గవిచర్ల, ఎల్గూర్‌స్టేషన్-జాటోతు తండా తదితర రహదారుల వెంట ఉన్న బావులు ప్రమాదకరంగా పరిణమించాయి. మండల కేంద్రం నుంచి గవిచర్లకు వెళ్లే రోడ్డుకు మరమ్మతు చేస్తుండగా రోడ్డు వ్యవసాయ బావి అంచువరకు వచ్చింది. ఇక్కడ ప్రమాదాలు జరిగే అవకాశాలు మరింత పెరిగాయి. ఇకనైనా సంబంధిత శాఖల అధికారులు స్పందించి రోడ్డు పక్కన ప్రమాకరంగా ఉన్న బావులకు రక్షణ గోడలు ఏర్పాటు చేసి ప్రయాణికులు ప్రమాదాల బారిన పడకుండా చూడాలని జనం కోరుతున్నారు.

రక్షణ గోడలు ఏర్పాటు చేయాలి



సంగెం-గవిచర్ల రోడ్డును ఆనుకుని ఉన్న బావికి రక్షణ గోడ ఏర్పాటు చేయలేదు. నిత్యం ఈ దారి మీదుగా మోడల్ స్కూల్ పిల్లలతో పలు ఆటోలు ప్రయాణించడం పరిపాటి. బావుల్లో నీరు ఉన్న క్రమంలో ప్రమాదం జరిగితే ప్రాణాపాయం ఖాయం. బావులకు రక్షణ గోడలు ఏర్పాటు చేయాలి.

-కొప్పుల రాకేష్, ఆటోడ్రైవర్

రక్షణ గోడలు నిర్మిస్తాం

మండలంలోని పలు రోడ్ల పక్కన బావులు ప్రమాదకరంగా ఉన్నట్లు గుర్తించాం. కొన్ని చోట్ల రోడ్డు నిర్మాణ సమయంలో రక్షణ గోడలు నిర్మించాము. కొన్ని చోట్ల బావులకు రక్షణ లేదు. గవిచర్ల రోడ్డుకు ఉన్న బావికి రక్షణ గోడ నిర్మిస్తాం. మిగతా రోడ్లలోని వ్యవసాయ బావుల వద్ద సైతం ప్రమాదాలు చోటు చేసుకోకుండా జాగ్రత్త చర్యలు చేపడతాము.

-అభిరామ్, పీఆర్ ఏఈ సంగెం

ఘనంగా ఆదివాసీ దినోత్సవం



ఖానాపురం : జెండా ఆవిష్కరిస్తున్న డీటీడీఓ సౌజన్య

ఖానాపురం : మండలంలోని పలు గ్రామాల్లో ప్రపంచ ఆదివాసీ దినోత్సవ వేడుకను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. మంగళవారిపేటలో డీటీడీఓ సౌజన్య జెండా ఆవిష్కరించగా తుడుందెబ్బ జిల్లా అధ్యక్షుడు గొంది నాగేశ్వర్‌రావు మాట్లాడారు. గ్రామ పరిధిలోని 1200 ఎకరాల భూములకు పహాణీలు అందించి హక్కులు కల్పించాలని, రుణమాఫీ వర్తింపజేయాలని కోరుతూ డీటీడీఓకు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో ఆర్ఐ సత్యనారాయణ, పంచాయతీ కార్యదర్శి యుగేందర్, తదితరులు పాల్గొన్నారు.

అశోక్‌నగర్‌లో..

అశోక్‌నగర్ గిరిజన సైనిక్ స్కూల్‌లో ప్రిన్సిపాల్ గట్ల సురేందర్ ఆధ్వర్యంలో విద్యార్థులకు వ్యాసరచన, పెయింటింగ్, ఫ్లోర్ ఆర్ట్, సింగిల్ డ్యాన్స్, ఫ్యాన్సీ డ్రెస్ పోటీలు నిర్వహించారు. విద్యార్థులు ఆదివాసీ సాంప్రదాయ దుస్తుల్లో ఆకట్టుకున్నారు. ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో డైరెక్టర్ శ్రీనివాసరావు, వైస్ ప్రిన్సిపాల్ కుమార్, సాయిలు, తదితరులు పాల్గొన్నారు.

తోటి తెగ రాణించాలి

గీసుకొండ : ఎస్టీ జాబితాలో వర్గీకరణ చేయాలని సుప్రీంకోర్టు ఇటీవల ఇచ్చిన తీర్పు నేపథ్యంలో తోటి తెగకు చెందిన ఆదివాసీలు అవకాశాలను వినియోగించుకుని అన్ని రంగాల్లో రాణించాలని ఆ తెగ ఉమ్మడి జిల్లా కమిటీ అధ్యక్షుడు గుర్రం రఘు ఆకాంక్షించారు. గ్రేటర్ వరంగల్ పరిధిలోని జాన్‌పాక వద్ద ఉన్న తోటి తెగ జిల్లా కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. అనంతరం ఆ తెగ జిల్లా గౌరవ సలహాదారు సోమ సాంబయ్య మాట్లాడుతూ సంస్కృతి సంప్రదాయాలను కాపాడాలని సూచించారు. కార్యక్రమంలో నాయకులు సోయం శరత్‌బాబు, నాగరాజు, బిక్షపతి, రవీందర్, శ్రీనివాస్, రాజబాబు, రవి, ప్రశాంత్, అశోక్, ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

పెద్దమ్మ ఆలయ దర్వాజ ప్రతిష్ఠాపన



చెన్నారావుపేట : మండలంలోని కోనాపురంలోని పెద్దమ్మ తల్లి ఆలయ దర్వాజను ముదిరాజ్ కులస్తులు శుక్రవారం ప్రతిష్ఠించారు. గ్రామానికి చెందిన అన్నెబోయిన సారంగం దర్వాజ బహూకరించగా అర్చకులు శివకృష్ణాచార్యుల మంత్రోచ్చారణ నడుమ ప్రతిష్ఠించి మొక్కులు చెల్లించారు. కార్యక్రమంలో కుల పెద్దలు మండల కుమారస్వామి, కీసరి సాంబరాజు, మండల నర్సింహరాములు, మండల అనిల్, కీసరి శివ పాల్గొన్నారు.

గుంతల పూడ్చివేత



చెన్నారావుపేట : మండలంలోని తిమ్మరాయినిపహాడ్ మీదుగా పాపయ్యపేట వెళ్లే దారిలో ప్రమాదకరంగా ఉన్న గుంతలను కూలీలు శుక్రవారం పూడ్చివేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ గ్రామ కమిటీల అధ్యక్షులు జయరాజ్, ప్రభాకర్ మాట్లాడారు. గుంతలతో ప్రయాణికులు, వాహనదారులు ఇబ్బంది పడుతుండగా సమస్యను ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి దృష్టికి తీసుకెళ్లగా ఆయన స్పందించి పూడ్చివేతకు ఆదేశించారని చెప్పారు. త్వరలో డబుల్ రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభమవుతాయని తెలిపారు.

రెవెన్యూ ఉద్యోగుల నిరసన

చెన్నారావుపేట : రంగారెడ్డి జిల్లాలో గిర్దావర్లను, సిబ్బందిని నాయబ్ తహసీల్దార్ ఆనంద్ నాయక్ ఇబ్బందులకు గురి చేయడాన్ని వ్యతిరేకిస్తూ స్థానిక తహసీల్దార్ కార్యాలయం ఎదుట రెవెన్యూ ఉద్యోగులు శుక్రవారం మధ్యాహ్నం భోజన విరామ సమయంలో నల్ల బ్యాడ్జీలతో నిరసన తెలిపారు. అనంతరం ఆనంద్ నాయక్‌పై ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ తహసీల్దార్ ఫణికుమార్‌కు తెలంగాణ రెవెన్యూ ఎంప్లాయీస్, నాన్ గెజిటెడ్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు కొండమల్ల రవి అధ్వర్యంలో వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో సర్వేయర్ విద్యశ్రీ, ఉద్యోగులు మహమ్మద్ అమ్జద్ ఖాన్, తదితరులు పాల్గొన్నారు.

గాయపడిన వ్యక్తి మృతి

గీసుకొండ : మండలంలోని మచ్చాపురం వద్ద గత నెల 28న రోడ్డు ప్రమాదంలో గాయాల పాలైన లారీ చెన్నారావుపేట మండలం పాపయ్యపేటకు చెందిన లారీ డ్రైవర్ బాకీ సుధాకర్ (48) హైదరాబాద్‌లోని నిమ్స్‌లో చికిత్స పొందుతూ పరిస్థితి విషమించి గురువారం మృతి చెందాడు. ఆయన బైక్‌పై వెళ్తుండగా అదుపుతప్పి పడిపోగా ఆస్పత్రికి తరలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ బాబులాల్ తెలిపారు.

రైతులకు రుణమాఫీ చెక్కుల పంపిణీ



చెన్నారావుపేట : రుణమాఫీ చెక్కు అందజేస్తున్న చైర్మన్ సత్యనారాయణరెడ్డి

చెన్నారావుపేట : మండల కేంద్రంలోని సొసైటీ ఆవరణలో రైతులకు మంజూరైన రుణమాఫీ చెక్కులను చైర్మన్ ముద్దసాని సత్యనారాయణరెడ్డి శుక్రవారం పంపిణీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడారు. రుణమాఫీకి సంబంధించిన పంట రుణాల రెన్యువల్ చెక్కులు అందజేస్తున్నట్లు తెలిపారు. సొసైటీ పరిధిలోని రైతులు పంట రుణాలను గ్రామాల వారీగా రెన్యువల్ చేసుకోవాలని సూచించారు. సోమవారం అక్కల్‌చెడ, అమీనాబాద్, కోనాపురం, మంగళవారం మగ్దుంపురం, జల్లీ, కొత్తూరు, బుధవారం చెన్నారావుపేట, ఎల్లాయగూడెం, గురువారం ఉప్పరపల్లి, రాగంపేట, శుక్రవారం రాజపల్లి, ముదిగొండ, శనివారం పాపయ్యపేట, చంద్రుగొండ వారీగా రెన్యువల్ చేయనున్నట్లు వివరించారు. అర్హులైన రైతులు పట్టాపాస్ పుస్తకం వన్‌బీ, ఆధార్ కార్డు జిరాక్స్, రెండు పాస్‌పోర్ట్ సైజ్ ఫొటోలు, ఈసీ అందించి రుణాలను రెన్యువల్ చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు భూక్య గోపాల్‌నాయక్, కిసాన్ సెల్ జిల్లా ఉపాధ్యక్షుడు సాధు మధుసూదన్‌రెడ్డి, డైరెక్టర్లు మజ్జిగ రాంబాబు, రాజు, గోపీ, కవిత, మంజుల నారాయణరెడ్డి, రమాదేవి మహేందర్‌రెడ్డి, పూల్ శంకర్, కోమల, రమేష్, తాళ్లపెల్లి నర్సయ్య, రవి, మానిక్‌రెడ్డి, సీఈఓ చిట్టి రవి, సిబ్బంది పాల్గొన్నారు.

లబ్ధిదారులకు సీఎంఆర్‌ఎఫ్..

మండలంలోని శంకరంతండాకు చెందిన భూక్య శోభన్, చెరువుకొమ్ముతండాకు చెందిన వినోద, తిమ్మరాయినిపహాడ్‌కు చెందిన అరుణ, అడ్డబాట తండాకు చెందిన బుజ్జి, అమీనాబాద్ తండాకు చెందిన రూప్తీలకు మంజూరైన సీఎంఆర్‌ఎఫ్ చెక్కులను కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు భూక్య గోపాల్ నాయక్ పంపిణీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడారు. ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి సహకారంతో బాధితులకు సీఎంఆర్‌ఎఫ్ చెక్కులు మంజూరు చేయించినట్లు తెలిపారు. కార్యక్రమంలో కిసాన్ సెల్ జిల్లా ఉపాధ్యక్షులు సాధు మధుసూదన్‌రెడ్డి, నన్నెబోయిన రమేష్, మాజీ సర్పంచ్ భద్రు నాయక్, గ్రామ కమిటీల అధ్యక్షులు నర్సయ్య, బొంత శ్రీను, కుండె కుమారస్వామి, జోరు వీరయ్య, హనుమ నాయక్, ప్రతాప్‌రెడ్డి, చెవ్వ వెంకన్న, మెంతుల రమేష్, తోట రాము, వీరూ నాయక్, తదితరులు పాల్గొన్నారు.



చెన్నారావుపేట : చెక్కు అందజేస్తున్న గోపాల్



రాయపర్తి : చెక్కు అందజేస్తున్న రవీందర్‌రెడ్డి

పోతిరెడ్డిపల్లిలో..

రాయపర్తి : మండలంలోని పోతిరెడ్డిపల్లికి చెందిన లబ్ధిదారులకు మంజూరైన సీఎంఆర్‌ఎఫ్ చెక్కులను కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఈదులకంటి రవీందర్‌రెడ్డి శుక్రవారం పంపిణీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడారు. ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను ప్రజలు వినియోగించుకోవాలని కోరారు. గ్రామానికి చెందిన దుర్గమ్మకు రూ.12 వేల, అజిత్‌కు రూ.15 వేల విలువైన చెక్కులు మంజూరైనట్లు తెలిపారు. కార్యక్రమంలో పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షుడు ఎల్లయ్య, నాయకులు మందపురి అశోక్, శంకర్, హుస్సేన్ పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి బీమా డబ్బు అందజేత



నర్సంపేట రూరల్ : నర్సంపేట మండలంలోని చంద్రయ్యపల్లిలోని చంద్ర పురుషుల పొదుపు సంఘం సభ్యుడిగా రిటైర్ అయి మార్గదర్శకుడుగా చేరిన బరిగెల కొమురయ్య ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా ఆయన భార్య భాగ్యమ్మకు రూ.10 వేల బీమా డబ్బును అధ్యక్షుడు మహమ్మద్ ఉస్మాన్ శుక్రవారం అందజేశారు. మార్గదర్శక సహాయం కింద అందజేసినట్లు ఉస్మాన్ తెలిపారు. కార్యక్రమంలో సంఘం అధ్యక్షుడు కందుల శ్రీనివాస్‌గౌడ్, ఉపాధ్యక్షుడు బానోత్ రమేష్, పాలకవర్గ సభ్యులు వడ్డెపల్లి మృత్యుంజయుడు, రాజు తదితరులు పాల్గొన్నారు.

ఊరూరా స్వచ్ఛదనం-పచ్చదనం



దుగ్గొండి : మొక్క నాటుతున్న జెడ్పీ సీఈఓ రాంరెడ్డి, జిల్లా ఉద్యానశాఖ అధికారి సంగీతలక్ష్మి

సాక్షి నెట్‌వర్క్ : జిల్లాలోని నర్సంపేట, వర్ధన్నపేట, గీసుకొండ, నెక్కొండ, ఖానాపురం, పర్వతగిరి, నల్లబెల్లి, చెన్నారావుపేట, దుగ్గొండి, సంగెం, రాయపర్తి మండలాల్లో ఊరూరా స్వచ్ఛదనం-పచ్చదనం కార్యక్రమాన్ని శుక్రవారం ఘనంగా నిర్వహించారు. దుగ్గొండి మండలంలో జెడ్పీ సీఈఓ రాంరెడ్డి తోపాటు జిల్లా ఉద్యానశాఖ అధికారి సంగీతలక్ష్మి, వర్ధన్నపేట మండలంలో మునిసిపల్ చైర్‌పర్సన్ అంగోతు అరుణతోపాటు మునిసిపల్ కమిషనర్ జోనా, సీఐ సూర్యప్రకాశ్, గీసుకొండలో ఏసీపీ తిరుపతి, నెక్కొండలో వరంగల్ ఈస్ట్ జోన్ డీసీపీ రవీందర్, డీఆర్డీఏ పీడీ కౌసల్యాదేవి, ఏసీపీ కిరణ్‌కుమార్, నర్సంపేటలో కాంగ్రెస్ పార్టీ మునిసిపల్ ఫ్లోర్ లీడర్ వేముల సాంబయ్యగౌడ్, ఖానాపురంలో డిప్యూటీ డీఎంహెచ్ఓ ప్రకాశ్ మొక్కలు నాటారు. అలాగే పర్వతగిరి, నల్లబెల్లి, చెన్నారావుపేట, సంగెం మండలాల్లో ఎంపీడీఓలు, ప్రత్యేక అధికారులు, రాయపర్తిలో జిల్లా మత్స్య శాఖ అధికారి నాగమణి అతిథులుగా పాల్గొని కార్యక్రమాలు నిర్వహించారు. ప్రజలతో శ్రమదానం, ప్రతిజ్ఞ, తదితర కార్యక్రమాలు నిర్వహించారు.

వాహనదారులు నిబంధనలు పాటించాలి



వాహనాల పత్రాలను పరిశీలిస్తున్న ఏసీపీ కిరణ్, సీఐ, సిబ్బంది

- నర్సంపేట ఏసీపీ కిరణ్

దుగ్గొండి : వాహనదారులు ప్రభుత్వ నిబంధనలు పాటించాలని నర్సంపేట ఏసీపీ కిరణ్ స్పష్టం చేశారు. మండలంలోని గిర్నిబావిలో పోలీసులు శుక్రవారం నాకాబందీ నిర్వహించారు. వరంగల్-నర్సంపేట ప్రధాన రహదారిపై ఏసీపీ ఆధ్వర్యంలో పోలీసులు కార్లు, ద్విచక్ర వాహనాలు, ఆటోలను నిలిపివేసి క్షుణ్ణంగా తనిఖీ చేశారు. 52 వాహనాలకు సరైన పత్రాలు లేకపోవడంతో జరిమానా విధించారు. నలుగురు వ్యక్తులు మద్యం మత్తులో వాహనాలు నడుపుతుండగా అదుపులోకి తీసుకుని కేసు నమోదు చేశారు. అనంతరం ఏసీపీ మాట్లాడారు. వాహనదారులు డ్రైవింగ్, ఇతర అన్ని పత్రాలు కలిగి ఉండడంతోపాటు మద్యం మత్తులో వాహనాలు నడపొద్దని, అసాంఘిక కార్యకలాపాలకు వాహనాలు వినియోగించవద్దని, మైనర్లకు వాహనాలు ఇవ్వొద్దని, తదితర సూచనలు చేశారు. ప్రతీఒక్కరు వాహనాలకు ఇన్సూరెన్స్ చేయించాలి ్సందేనని చెప్పారు. కార్యక్రమంలో సీఐ రాజగోపాల్, దుగ్గొండి, ఖానాపురం, నల్లబెల్లి ఎస్సైలు నీలోజు వెంకటేశ్వర్లు, రఘుపతి, ప్రశాంత్ బాబు, సిబ్బంది పాల్గొన్నారు.

ప్రజాసంక్షేమమే ధ్యేయంగా పాలన



నర్సంపేట : జెండా ఆవిష్కరిస్తున్న ఇంద్రదేవ్



ఖానాపురం : జెండా ఆవిష్కరిస్తున్న ఎల్లాగౌడ్

- 64వ యూత్ కాంగ్రెస్ ఆవిర్భావ వేడుకలు

నర్సంపేట : కాంగ్రెస్ పార్టీ ప్రజాసంక్షేమమే ధ్యేయంగా పాలన సాగిస్తోందని యూత్ కాంగ్రెస్ నర్సంపేట నియోజకవర్గ అధ్యక్షుడు వేముల ఇంద్రదేవ్ తెలిపారు. పట్టణంలోని పార్టీ కార్యాలయంలో యూత్ కాంగ్రెస్ 64వ ఆవిర్భావ వేడుకలు శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంద్రదేవ్ పార్టీ జెండాను ఆవిష్కరించి మాట్లాడారు. పేదలందరికీ ప్రభుత్వ పథకాలు అందేలా యూత్ కాంగ్రెస్ నాయకులు కృషి చేయాలని సూచించారు. కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ రాష్ట్ర జాయింట్ సెక్రెటరీ మోడెం ఎల్లాగౌడ్, నియోజకవర్గ వర్కింగ్ ప్రెసిడెంట్ పాదిల్ల నరేష్, నియోజకవర్గ ఉపాధ్యక్షులు రూపిక శ్రావణ్‌కుమార్, ములుకల మనీష్, పట్టణ అధ్యక్షుడు షఫీ, మండల అధ్యక్షులు నరికె ప్రవీణ్, రాజు, ప్రధాన కార్యదర్శి బొంత రంజిత్, ఉపాధ్యక్షులు కందిక ప్రవీణ్, తదితరులు పాల్గొన్నారు.

ఖానాపురం : మండలంలోని బుధరావుపేటలో యూత్ కాంగ్రెస్ రాష్ట్ర సహాయ కార్యదర్శి మోడెం ఎల్లాగౌడ్ జెండా ఆవిష్కరించి మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీతోనే అన్ని వర్గాల అభివృద్ధి సాధ్యమని చెప్పారు. ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాల్సిన బాధ్యత శ్రేణులపైనే ఉందన్నారు. కార్యక్రమంలో నాయకులు చెడిపాక ఉపేందర్, చాంద్‌పాషా, ప్రభాకర్, మొలకల మురళి, ప్రశాంత్, వినోద్‌కుమార్, సలీమ్ పాల్గొన్నారు.

ఉచిత సంతాన సాఫల్య వైద్యశిబిరం



మహిళలతో మాట్లాడుతున్న వైద్యులు

నర్సంపేట : హనుమకొండకు చెందిన లక్ష్మీ నర్సింహ హాస్పిటల్ ఐవీఎఫ్ సెంటర్ ఆధ్వర్యంలో నర్సంపేటలోని శశి మల్టీ సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రిలో మహిళలకు ఉచిత సంతాన సాఫ్య వైద్య శిబిరం శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా నియోజకవర్గంలోని పలు ప్రాంతాల నుంచి మహిళలు భారీ సంఖ్యలో రాగా ప్రముఖ స్త్రీ వైద్య నిపుణురాలు డాక్టర్ సంధ్యారాణి పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. అనంతరం మహిళలకు సూచనలు అందించారు. సంతాన సాఫ్యలతపై అవగాహన కల్పించారు. సంతానం కాని మహిళలు ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు. వైద్యులను సంప్రదించి సరైన చికిత్స చేయించుకుంటే ఫలితం ఉంటుందని చెప్పారు. హనుమకొండలోనూ హైదరాబాద్, ఇతర మహానగరాల స్థాయిలో సంతాన సాఫల్య వైద్యసేవలు అందుతున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ప్రముఖ వైద్యులు సింధురారెడ్డి, అనిత, శశి, శ్రీలతరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

ప్రమాదకరంగా పోస్టుమార్టం గది



వర్ధన్నపేట : పట్టణంలోని సంగెపు వాగు ఒడ్డున శ్మశానవాటిక సమీపంలో నిర్మించిన పోస్టుమార్టం గది ఎప్పుడు కూలుతుందో తెలియని ప్రమాదకర పరిస్థితిలో ఉంది. నూతన హంగులతో సకల సౌకర్యాలతో మునిసిపాలిటీ ఆధ్వర్యంలో నిర్మించగా వాగు ఒడ్డున ప్రహరీ నిర్మించారు. రెండు నెలల క్రితం వాగులోని ఇసుకను అక్రమంగా ట్రాక్టర్లలో భారీగా తరలించగా ఇటీవల కురిసిన వర్షాలకు వాగు వెంట ఇసుక కోతకు గురై ప్రహరీ కూలింది. దీంతో ప్రహరీని ఆదుకుని నిర్మించిన పోస్టుమార్టం గది పిల్లరు మీద ఆధారపడిన దుస్థితి నెలకొంది. భారీ వర్షాలు కురిసి వాగు మరింత కోతకు గురైతే పోస్టుమార్టం గదికి ముప్పు తప్పదని స్థానికులు ఆందోళన చెందుతున్నారు. ఇకనైనా వెంటనే సంగెపు వాగు నుంచి ఇసుక అక్రమ రవాణాను నిలిపివేసి కోతకు గురైన గదికి మరమ్మతు, ప్రహరీ నిర్మాణం చేపట్టాల్సి ఉంది.

సాక్షి
దినపత్రికలో ప్రకటనల కోసం మీ ప్రాంతంలో మా ప్రతినిధులు అందుబాటులో ఉన్నారు.
వివాహ, జన్మదిన, పదవీ విరమణ శుభాకాంక్షలు
వ్యాపార, ఉద్యోగ, బహిరంగ ప్రకటనలు
శ్రద్ధాంజలి, నిర్యాణము, వర్ధంతి మొదలగు
అన్ని రకాల ప్రకటనలు ఇవ్వదలిచిన వారు సంప్రదించండి.
వరంగల్ రూరల్ :
9951602875 9553955722
Office mail : wglsakshiadvt@gmail.com

సాక్షి
పాఠక మహాశయులకు విజ్ఞప్తి
మీకు సాక్షి దినపత్రిక అందడంలో ఏమైనా ఇబ్బందులున్నా, లేక సాక్షికి బదులుగా ఇతర దిన పత్రికలు వేస్తున్న యెడల ఈ ఫోన్ నంబర్లకు ఉదయం 7.00 గం॥ల నుండి రాత్రి 8.00 గం॥ల లోపు తెలుపగలరు. వెంటనే తగు చర్యలు తీసుకోబడును.
డి. రాజు యాదవ్ (S.R) : 9502950309 (వర్ధన్నపేట
ఎం. మురారి (S.R) : 9502950309 (నర్సంపేట)
పి.చంద్రశేఖర్ (A.C.O) : 9963646944